క్లుప్తంగా

వెండి బిందె బహూకరణ

చింతకాని: మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్సై జమ్ముల విద్యాసాగర్‌రెడ్డి, మీరాదేవి దంపతులు వెండి బిందెను శుక్రవారం బహూకరించారు. సర్పంచ్ చాట్ల సురేష్, మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి, అర్చకుడు బెల్లంకొండ ఆదిశేష శాస్త్రి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పనులు పూర్తిచేయాలి

ముదిగొండ: మండల పరిధిలోని వల్లాపురంలో వననర్సరీని శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు పరిశీలించారు. నర్సరీలో పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. మల్లికార్జునస్వామి దేవాలయం వద్ద జాతర జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై సమీక్షించారు. ఎంపీఓ సూర్యనారాయణ పాల్గొన్నారు.

వీల్‌చైర్ పంపిణీ

చింతకాని: మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దివ్యాంగ వృద్ధుడు చావా కృష్ణయ్యకు దాత యన్నం మధుసూదన్‌రెడ్డి అందజేసిన వీల్‌చైర్‌ను సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య శుక్రవారం పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ బొర్రా ప్రసాద్‌రావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఐఈఆర్పీ కేఎస్ కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి రవీందర్, వార్డు సభ్యులు బోసు, కవిత పాల్గొన్నారు.

వైద్య శిబిరం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఎల్.అనుదీప్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కౌన్సిలర్ ఎస్‌కె.చాంద్‌పాషా, హెచ్ఎం వీర్ల సరోజిని, కో–ఆప్షన్ సభ్యులు తడికమళ్ల ప్రకాశరావు, మదీనాపాషా, సిబ్బంది శ్రీధరణి, ఈశ్వరమ్మ, అశోక్, చందన పాల్గొన్నారు.

మిరప తోటల పరిశీలన

కల్లూరు రూరల్: సీఎల్పీనేత భట్టి విక్రమార్క కిసాన్‌సెల్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్ ఆదేశాల మేరకు కల్లూరు మండల కిసాన్‌సెల్ అధ్యక్షుడు సేలంబ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో కప్పల బంధం, బత్తుల పల్లిగ్రామంలో మిరపతోట వరి పైరులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గోసు వెంకటకృష్ణ, కోటేశ్వరావు, ఏసు, ఐలూరి నారాయణరెడ్డి, కొండయ్య, నాగులు, శీలం కృష్ణారెడ్డి, పిచ్చిరెడ్డి, తులశమ్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలేదీక్షలు

వైరా: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ వైరా పట్టణంలో జర్నలిస్టులు చేపట్టిన రిలేదీక్షలు శుక్రవారం రెండో రోజుకు చేరుకున్నాయి. జర్నలిస్టుల దీక్షలకు మాజీ ఎంపీ పొంగులేటి అనుచరురాలు బాణోత్ విజయాబాయి, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ నాయకుడు మాళోత్ రాందాస్ నాయక్, ప్రజాపంథా నాయకుడు ఆవుల వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి వై.గోపాలరావు తదితరులు సంఘీభావం ప్రకటించి ప్రభుత్వం తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ నారపోగు అరుణ దీక్షా శిబిరాన్ని సందర్శించారు. శుక్రవారం దీక్షలలో భైఠాయించిన వారిలో ఎక్కిరాల శ్రీనివాసరావు, ఆది శ్రీకాంత్, మహ్మద్ రిజ్వాన్, రాజారావు, శేషగిరిరావు, ఆదూరి ప్రేమ్, లక్ష్మణాచారి, రవి, కృష్ణ, మనోహర్, యం విజయ్ తదితరులున్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

బోనకల్: మండల పరిధిలోని గోవిందాపురం (ఏ) గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ మహిళలు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. 15 రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్లు రావటం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పైపులు పగిలి నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌ను సవరించాలి

వైరా: కేంద్ర బడ్జెట్‌ను సవరించి వ్యవసాయ రంగానికి పది శాతం నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం పట్టణాధ్యక్షుడు మల్లెంపాటి రామారావు డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడులో సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కోత విధించి రైతులను వ్యవసాయం నుంచి దూరం చేయడానికి చూస్తుందన్నారు. నాయకులు పాపగంటి రాంబాబు, విద్యాసాగర్, పి కృష్ణ, వీరభద్రం, మోతీ, తిరపతిరావు, కృష్ణమూర్తి, నరసింహారావు, మురళీ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

బోనకల్: మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో వ్యవసాయ అధికారులు శుక్రవారం రైతు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భాస్వరం ఎరువును కరిగించే జీవన ఎరువుల వాడకం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. పంట ఎదుగుదలలో భాస్వరం వంటి స్థూల పోషకం కీలకమైందని, భాస్వరం పోషకం వేర్ల అభివృద్ధికి, వివిధ జీవక్రియలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తుందన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి నాగసాయి, రైతులు నాగేశ్వరరావు, ఉమ్మినేని భాస్కరరావు, వంగల రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రాంగణం.. సమస్యల వలయం

వీఎం బంజర బస్టాండ్‌లో అన్నీ సమస్యలే..

- సరైన వసతుల లేక ప్రయాణికుల ఇక్కట్లు
- దుర్గంధానికి తోడు చోరీల బెడద



బస్టాండ్ ఆవరణలో బల్లలపై కూర్చున్న ప్రయాణికులు



శిథిలావస్థకు చేరుకున్న వీఎం బంజర బస్టాండ్

పెనుబల్లి: మండలంలోని వీఎం.బంజర బస్టాండ్‌లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఖమ్మం–సత్తుపల్లి, విజయవాడ– భద్రాచలం రహదారులకు మధ్య జంక్షన్ పాయింట్‌గా ఉన్న ఈ బస్టాండ్‌కు రోజు వందలాది బస్సులు, వేలాది మంది ప్రయాణికుల రాకపోకలు సాగుతున్నాయి. అయితే, బస్టాండ్ ఆవరణలో మౌలిక సదుపాయాలు లేక ప్రయాణికులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

జలగం హయాంలో నిర్మాణం..

ఈ బస్టాండ్‌ను 45 ఏళ్ల క్రితం జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయాన నిర్మించారు. రానురాను భవనం శిథిలావస్థకు చేరడంతో తాత్కాలిక మరమ్మతులతో నెట్టుకొస్తున్నారు. ఇక ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు లేకపోవడం, ఉన్న వాటిని నిర్వహణ సక్రమంగా లేదు. దీంతో బస్టాండ్ ఆవరణలోనే మూత్ర విసర్జన చేస్తుండడం, బస్టాండ్ క్యాంటీన్‌లోని మురుగునీరు బయటకు పోయే డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా లేక దుర్గంధం వెదజల్లుతుంది.

అనేక సమస్యలు..

- బస్టాండ్ ఆవరణలో కెమెరాలను అమర్చినా అవి పనిచేయకపోవడంతో చోరీలు సర్వసాధారణమయ్యాయి.
- ప్రయాణికులకు అనుగుణంగా బస్టాండ్ ఆవరణ లేక, ఆరుబయట బల్లలపైనే ఎండ, వానలో వేచి ఉండాల్సి వస్తోంది.
- బస్టాండ్‌పై భాగంలో డ్రైవర్ల విశ్రాంతి కోసం ఏర్పాటు చేసిన గదులు శిథిలావస్థకు చేరగా నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో రాత్రి సమయంలో ఈ గదులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని, ఇకనైనా అధికారులు స్పందించి ప్రయాణికులకు సరిపడా వసతులతో కొత్త బస్టాండ్ నిర్మించాలనే డిమాండ్ వెల్లువెత్తుతోంది.



నిరుపయోగంగా మారిన సీసీ కెమెరాలు

నూతన భవనం నిర్మించాలి



ప్రయాణికులకు సదుపాయాలు కల్పిస్తూ బస్టాండ్ నూతన భవనం ని ర్మించాలి. పాతభవనం పెచ్చులు ఊడిపడుతున్నాయి. స్థలం విశాలంగా ఉన్నందున కొత్త భవనం నిర్మించాలి. అలాగే, షాపింగ్ కాంప్లెక్స్ కూడా నిర్మిస్తే ఆదాయం సమకూరుతుంది.

– పామర్తి అమర్‌నాథ్ గౌడ్, లంకాసాగర్

మురుగు వాసన వస్తోంది..



బస్టాండ్ ఆవరణలో బహిరంగ మూత్ర విసర్జన వల్ల దుర్వాసన వెదజల్లుతోంది. మరుగుదొడ్లను సక్రమంగా శుభ్రపరిచి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలి. క్యాంటీన్ నుండి మురుగునీరు సాఫీగా వెళ్లేల చేస్తే స్థానికులకు ఇబ్బంది ఉండదు.

– ఎస్‌కే.పాషా, టీసీ కాలనీ వాసి

‘కంటివెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి



ఎర్రుపాలెం: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

చింతకాని: కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రాంబాబు తెలిపారు. మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. సర్పంచ్ షేక్ గౌసాబీ, జెడ్పీటీసీ పర్చగాని తిరుపతి కిషోర్, మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు, వైద్యులు మాధవి, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణారావు, ఏఎన్ఎంలు రుతుకుమారి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని పెద్దగోపవరం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ దేవరకొండ శిరీష, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, సర్పంచ్ ఇనపనూరి శివాజీ ప్రారంభించారు. వైద్యులు పలువురికి కంటి పరీక్షలు చేసి కళ్లజోళ్లు అందజేశారు. మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, డాక్టర్లు ప్రేమ్‌కుమార్, సాయికిరణ్, ఎంపీటీసీ సగ్గుర్తి కిశోర్, ఉపసర్పంచ్ లక్కిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పంబి సాంబశివరావు, పంచాయతీ సెక్రటరీ బుచ్చన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మండలానికి రూ.3.15 కోట్ల నిధులు

తల్లాడ: తల్లాడ మండలాభివృద్ధికి డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డీఎంటీ) నిధులు రూ.3.15 కోట్లు మంజూరయ్యాయని తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు శుక్రవారం అన్నారు. ఈ నిధులతో మండలంలోని పది గ్రామ పంచాయతీల్లో రూ.25 లక్షల చొప్పున కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. నిధుల మంజైరుకు సహకరించిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

మండలంలోని లక్ష్మీపురం పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ మాట్లాడగా సొసైటీ చైర్మన్ వీరమోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట్‌లాల్, మాలోత్ కళ్యాణి, ముత్తారెడ్డి, బాలచౌరీ, సంజీవ్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి




మాట్లాడుతున్న విజయాబాయి

కొణిజర్ల/కారేపల్లి: వైరాలో ఈనెల 15న ఏర్పాటుచేసిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావుతో పాటు నాయకురాలు బానోత్ విజయాబాయి కోరారు. కొణిజర్లలో శుక్రవారం వారు మాట్లాడుతూ సమ్మేళనానికి అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చేలా గ్రామగ్రామాన ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రాయల పుల్లయ్య, రచ్చా రామకోటయ్య, కొనకంచి మోషె, సురభి వెంకటప్పయ్య, చల్లగుండ్ల సురేష్, కనగంటి రావు, గడల నరేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఇక కారేపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో నాయకుడు మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు స్థాయి మరిచి విమర్శలు చేయొద్దని హితవు పలికారు. అన్ని వర్గాలను ఆదుకుంటున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై తప్పుడు విమర్శలు చేస్తే సహించేది లేదని చెప్పారు. కాగా, ఈనెల 15న జరగనున్న ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బానోతు దేవ్లా నాయక్, నర్సింగ్ శ్రీనివాసరావు, అజ్మీరా నరేష్, మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను, ఆలోతు నందరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర ఇవ్వని కేంద్రం

వైరా: రైతు ఉద్యమం సందర్భంగా రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇస్తామని చెప్పి ఉద్యమాన్ని నిలిపి వేయించిన కేంద్రం ఇప్పటివరకు కనీస మద్దతు ధర అమలు చేయలేదని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం వైరాలో సంఘం వైరా, కల్లూరు సబ్ డివిజన్ కమిటీ సదస్సు నిర్వహించారు ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బందుల వెంకయ్య, జిల్లా నాయకులు అర్జునరావు, అప్పారావు, లాజరు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, గంటా శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మోటివేషన్ తరగతులు



వైరారూరల్: పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు



కొణిజర్ల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొణిజర్లలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ ఆకుల వెంకటేశ్వర్లు మోటివేషన్ తరగతులు నిర్వహించి పలు సూచనలు అందజేశారు. బాలాజీ ఎస్టేట్ ఖమ్మం అధినేత వత్సవాయి రవి అందజేసిన పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. సర్పంచ్ సూరంపల్లిరామారావు, ప్రధానోపాధ్యాయుడు దామాల పుల్లయ్య, ఎస్ఎంసీ చైర్మన్ డి.వెంకన్న, బాలాజీ ఎస్టేట్స్ ప్రతినిధి కళ్యాణ్ చౌదరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి, రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేషనల్ స్పీకర్ ఆకుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులు నిర్వహించారు. అనంతరం పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. సర్పంచులు సాదం రామారావు, పసుపులేటి వినోద, హెచ్ఎంలు శివన్నారాయణ, వీరభద్రరావు, ఎస్టేట్ సంస్థ బాధ్యులు బోనాల వీరభద్రరావు, బోయినపల్లి కొండా, దోసపాటి కళ్యాణ్, వీసం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొంగులేటి పర్యటన

ఎర్రుపాలెం/ తల్లాడ: ఎర్రుపాలెం, తల్లాడ మండల్లాలోని పలు గ్రామాల్లో శుక్రవారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి పలు వివాహాలకు, దశ దినకర్మలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందజేశారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు, జెడ్పీటీసీ శీలం కవిత, మాజీ జెడ్పీటీసీ అంకసాల శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్లు శీలం అక్కిరెడ్డి, దిరిశాల నరసింహారావు, సర్పంచ్‌లు కొత్తపల్లి విద్యాసాగర్, చెన్నంరాజు పురుషోత్తంరాజు, గూడూరు రమణారెడ్డి, నర్సిరెడ్డి, బుర్రా నారాయణ, నర్సింహారెడ్డి, ఎం.వెంకయ్య, తల్లపురెడ్డి పిచ్చిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, అయిలూరి వెంకట కోటారెడ్డి, వెంకటాచారి, శేషగిరిరావు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ఆర్టీసీ

మధిర: ప్రజల వద్దకే ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాటూరుపేట గ్రామంలో మధిర డిపో మేనేజర్ దేవదానం ఆధ్వర్యంలో ఆర్టీసీ కల్పిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ సంస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు



ట్రోఫీ అందజేస్తున్న రాజశేఖర్

వైరా: మున్సిపాలిటీ పరిధిలోని సంతబజార్‌లో నిర్వహించిన క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈపోటీల్లో ఆల్ ఆర్ వన్ ఫ్యామిలీ జట్టు, లక్ష్మీ మెమోరియల్ జట్టు, నూతనకల్ (తల్లాడ) వారియర్స్ జట్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ఈమేరకు విజేతలకు మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ బహుమతులు అందజేశారు. వార్డు కౌన్సిలర్ బత్తుల గీతతో పాటు పి.సైదులు, దార్న రాజా, పి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



స్వీట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ రాంబాబు

మధిర: ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మధిర పట్టణంలోని ఆర్కే ఫౌండేషన్ అనాథాశ్రమంలో శుక్రవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు కోట రాంబాబు కేక్ కట్ చేసి, అనాథలకు స్వీట్లు పంపిణీ చేశారు. ప్రముఖ న్యాయవాది చావలి రామరాజు, కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ రమేష్, దోర్నాల సంతోష్, రత్నబాబు, తమ్మిశెట్టి బాలకృష్ణ, కంభంపాటి సురేష్, ఫౌండేషన్ వ్యవస్థాపకులు దోర్నాల రామకృష్ణ, జ్యోతి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

జాతరకు అధికసంఖ్యలో రావాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి : మండల పరిధిలోని నీలాద్రీశ్వరాలయంలో నిర్వహించే మహా శివరాత్రి వేడుకుల పోస్టర్లను శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18న నీలాద్రీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దీవెనలు పొందాలని సూచించారు. అనంతరం మహాశివరాత్రి మహోత్సవానికి విచ్చేయుచున్న భక్తుల కోసం ఆలయ ఆవరణలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ఆలయ ఈఓ పాకాల వెంకటరమణ, డైరెక్టర్ మానుకోట మధు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మకమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, నాయకులు దొడ్డ శంకరరావు, బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ రఫీ, సాంబశివారెడ్డి, సందిగం ప్రసాద్, బుడేన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యం



సంభానికి స్వాగతం పలుకుతున్న కోలాట బృందం

తల్లాడ: పేదల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ నాయకులు సంభాని చంద్రశేఖర్ అన్నారు. తల్లాడ మండలం అన్నారుగూడెం, తల్లాడ, మల్లవరం, ముద్దునూరు గ్రామాల్లో శుక్రవారం హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామల్లో జరిగిన సభలో సంభానీ మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారం మోపుతున్నాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలను అధికంగా పెంచిందన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానాలను విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలోలో సత్తుపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, తల్లాడ మండలాధ్యక్షుడు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కటికి కిరణ్, పెద్ద బోయిన దుర్గాప్రసాద్, రాఘవులు, తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మజార్, భూక్యా అంజయ్య, ఎర్రి కృష్ణారావు, జమాల్, పునాటి సత్యం, ఆగస్టీన్, పుట్టా వెంకటనారాయణ, కొలిపాక వెంకటరామయ్య, ఖాన్ పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే యాత్ర



మాట్లాడుతున్న రామలింగేశ్వరరావు

కల్లూరు: భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలవద్దకు తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో బీజేపీ భరోసా యాత్ర ప్రారంభించిందని పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. కల్లూరు ఎస్పీలో పార్టీ అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు వస్తున్నా ఒక్క పైసా కేంద్ర ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం అనడం విడ్డూరంగా ఉందన్నారు. మండలాధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ కోటపాటి శివాజీ, నియోజకవర్గ కన్వీనర్ భాస్కరిణి వీరంరాజు, జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఈవూరి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి గుండపనేని అనీల్, కిసాన్‌మోర్చా మండలాధ్యక్షుడు ఆనంగి నరసింహారావు, ఎస్సీ, ఎస్టీ కిసాన్ మోర్చాసెల్ అధ్యక్షులు మాదుగుల చిన్నికృష్ణ, కేశోత్ కృష్ణ, మండవ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు దాతల సౌకర్యాలు

మధిర: ప్రభుత్వానికి తోడు దాతలు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని ఎన్ఆర్ఐ దంపతులు తేళ్ల వెంకటేశ్వరరావు – డాక్టర్ నళినాక్షి సూచించారు. పట్టణంలోని తేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం కుటుంబీకులతో కలిసిన సందర్శించిన వారు అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలకు తేళ్ల నల్లూరి ఫ్యామిలీ ట్రస్ట్ ద్వారా సౌకర్యాలు కల్పించగా, మరిన్ని వసతులు కల్పించడంపై దృష్టి సారించనున్నటుల తెలిపారు. అనంతరం వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు. పుతుంబాక శ్రీకష్ణప్రసాద్, మాధవరపు నాగేశ్వరరావు, శ్రీధర్ పాల్గొన్నారు.

యంగ్ ఉమెన్స్ కన్వెన్షన్‌ను విజయవంతం చేయాలి

మధిర: పోరాటాల పుటిగడ్డ మధిరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర యంగ్ ఉమెన్స్ కన్వెన్షన్‌ను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ కోరారు. మధిర బోడెపూడి భవనంలో డీవైఎఫ్ఐ టౌన్ కార్యదర్శి దోర్నాల విజయ్ అధ్యక్షతన శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11న ఉదయం 10 గంటలకు మధిర పట్టణంలో ప్రదర్శన, అనంతరం వర్తక సంఘంలో సెమినార్ జరుగుతుందన్నారు. యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి నరేష్, సురేష్, దివ్వెల వీరాంజనేయులు, రమేష్, సైదులు, ఖాదర్ పాల్గొన్నారు.

‘భోజన’ వర్కర్ల నిరసన

ఏన్కూరు: మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి మండల కార్యదర్శి ఏర్పుల రాములు కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలో శుక్రవారం వర్కర్లు నిరసన తెలిపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వర్కర్లు విజయకుమారి, సుగుణమ్మ, చుక్కమ్మ, సీత, మరియమ్మ, కమలమ్మ పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్ నిర్మాణానికి స్థల వితరణ




స్థలపత్రాలతో అసిస్టెంట్ కలెక్టర్ రాధికాగుప్తా, ప్రసాదరావు తదితరులు

చింతకాని: మండలంలోని కొదుమూరులో ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గ్రామానికి చెందిన యల్నాటి కోటయ్య – వరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రసాదరావు అందజేశారు. ఈమేరకు రిజిస్ట్రేషన్ పత్రాలను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ రాధికా గుప్తా చేతుల మీదుగా గ్రామపంచాయతీకి అప్పగించారు. కాగా, కోటయ్య గతంలో జెడ్పీహెచ్ఎస్‌కు రెండెకరాల స్థలాన్ని ఇవ్వగా, ప్రసాదరావు సోదరులు వైకుంఠధామానికి రోడ్డు నిర్మాణం కోసం స్థలం ఇచ్చినట్లు తెలుసుకున్న అసిస్టెంట్ కలెక్టర్ వారిని అభినందించారు. సర్పంచ్ నక్కనబోయిన సుజాత, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ మంగీలాల్, ఎంపీఓ మల్లెల రవీంద్రప్రసాద్‌తో పాటు వీరబాబు, నారపోగు హేమ, ఈశ్వరాచారి, నక్కనబోయిన కృష్ణ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

కారేపల్లి: కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని శుక్రవారం గౌడసంఘం నాయకులు ఆవిష్కరించారు. కారేపల్లికి చెందిన కాసగాని నవాబు, లక్ష్మి దంపతుల కుమారులు శ్రీనివాస్, ఉపేందర్‌లు గౌడ్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని దాతలుగా అందజేయటంతో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో తరలివెళ్లి రేణుకాఎల్లమ్మకు బోనాలు సమర్పించారు.

అటెన్షన్ ప్లీజ్



పొంచి ఉన్న ప్రమాదం..



సత్తుపల్లి గాంధీనగర్-7 వీధి చివర ఉన్న కల్వర్టుకు ఆనుకుని గొయ్యి ఏర్పడింది. దీంతో అటుగా రాకపోకలు సాగించేవారు ప్రమాదాల బారిన పడుతున్నారు. కల్వర్టు కింది భాగాన ఫౌండేషన్ లేకపోవటంతో మట్టి కొట్టుకుపోయి గొయ్యి ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

– సత్తుపల్లి టౌన్

ప్రశ్నించాల్సిన అధికారి : కె.సుజాత, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి.
సెల్ నంబర్ : 8008801220